నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023 | KHAMMAM | పేజీలు : 12 PAGES



జీళ్లచెరువులో నిర్మించిన డీడబ్ల్యూటీపీ పాలేరు ఇన్‌టేక్ వెల్

## మిషన్ భగీరథ

# సక్సెస్ కథ ఇదీ..!

మనిషి బతికి ఉండాలంటే ఆక్సిజన్ తర్వాత కావాల్సింది తాగునీరు. ఆ తర్వాతే ఆహారం. ప్రజలందరికీ కనీస సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ నాటి పాలకులు ఈ విషయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. నాడు జిల్లా ప్రజలు తాగునీరు సరిగా అందక ఇబ్బంది పడ్డారు. ఇక వీధి నల్లాల వద్ద యుద్ధాలే జరిగేవి. కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు కిలోమీటర్ల కొద్దీ నడిచి వెళ్లి మరీ తాగునీరు తెచ్చుకునేవారు. వేసవిలో నీటిఎద్దడి తీవ్రంగా ఉండేది. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనతికాలంలోనే 'మిషన్ భగీరథ' చేపట్టారు. ఇంటింటికీ శుద్ధజలం అందిస్తున్నారు. దీనిలో భాగంగా పాలేరు ఇన్‌టేక్ వెల్, జీళ్లచెర్వు డీడబ్ల్యూటీపీ నుంచి జిల్లావాసులకు తాగునీరు అందుతున్నది. పథకం అమలవుతున్న విధానం, ప్రజల తాగునీటి కష్టాలకు చెక్ పెట్టిన తీరుపై 'నమస్తే' ప్రత్యేక కథనం.

*- కూసుమంచి, అక్టోబర్ 12*

- పాలేరు ఇన్‌టేక్ వెల్ నుంచి జీళ్ల చెరువు డీడబ్ల్యూటీపీకి పైప్‌లైన్
- పల్లెల్లో మంచినీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం
- గ్రామగ్రామాన వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణాలు
- ప్రతి ఇంటికీ ఉచితంగా నల్లా కనెక్షన్లు
- వేసవిలోనూ 'శుద్ధజలం' పుష్కలం

మధ్య పేజీల్లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- 'భద్రాచలం' బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావును గెలిపించాలి..
- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు..
- తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవు..
- బీఆర్ఎస్ భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తాతా మధు
- దుమ్ముగూడెం మండలం నడికుడిలో పార్టీ సమావేశం

8

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

**దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు**



కల్లూరుగూడెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

- ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- వేంసూరు మండలంలో విస్తృత పర్యటన
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- కుంచపర్తిలో 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన సండ్ర

8

## మధిరలో గులాబీ జెండా

# ఎగురవేస్తాం

- ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ప్రజల సోయి లేదు..
- ఎన్ని పదవులు చేపట్టినా అభివృద్ధి, సంక్షేమం ఊసేపట్టదు
- ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం
- బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

8లో



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

# ఎన్నికలపై నిఘానేత్రం




- పొరపాటు చేస్తే 'సీ విజిల్' యాప్‌లోనే ఫిర్యాదు
- పౌరుల బ్రహ్మాస్త్రం..
- ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానం
- సామాన్య పౌరులు సైతం ఫిర్యాదు చేసేలా యాప్ ఏర్పాటు
- ఫిర్యాదులపై స్పందించనున్న ఎన్నికల సంఘం అధికారులు

ఎన్నికల్లో నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్ పౌరుల చేతులో బ్రహ్మాస్త్రంగా మారింది. ప్రస్తుతం అధికారులు ఈ యాప్‌ను ఆధునీకరించి ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానం చేశారు. నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన ఫొటోలను, వీడియోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే నిమిషాల వ్యవధిలో ఎన్నికల అధికారులు స్పందిస్తారు. ఫిర్యాదుపై దర్యాప్తు చేయనున్నారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ నిబంధన ఉల్లంఘనను పొందుపరచవచ్చు.

–భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ సత్తుపల్లి, అక్టోబర్ 12

మధ్య పేజీల్లో..